APTEL /26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 182 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 శనివారం 22 ఆగస్టు 2026 వెల : 05/-

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా
# తేరుకోలేకపోతున్నాను

- విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆవేదన
- ఒక తండ్రిగా ఆ తల్లిదండ్రుల బాధను ఊహించలేకపోతున్నానని వ్యాఖ్య
- పాఠశాలల్లో శారీరక దండనలకు చోటులేదని స్పష్టీకరణ
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారులపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహించుకోలేను. మన పాఠశాలల్లో శారీరక దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ దురదృష్టకర ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో ప్రణయ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇండియా టుడేలో ప్రచురితమైన కథనాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ లోకేశ్ ఈ విధంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## ఉయ్యూరులో డయేరియాపై
# అసత్యాలు ప్రచారం

- కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని నారాయణ మండిపాటు
- ప్రస్తుతం ఆసుపత్రిలో 9 మంది చికిత్స పొందుతున్నారని వెల్లడి
- పరీక్షల నివేదిక ప్రకారం తాగునీటిలో బ్యాక్టీరియా లేదని వెల్లడైందన్న మంత్రి



ఉయ్యూరు, ఆగష్టు 21 : ఉయ్యూరులో డయేరియాపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారంటూ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయేరియా బాధితులను ఆయన పరామర్శించారు. అలాగే స్థానిక 5వ వార్డులో డయేరియా సోకిన ప్రాంత ప్రజలతో ఆయన మాట్లాడి.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో 9 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఉయ్యూరుతో పాటు పరిసర గ్రామాల్లో మొత్తం 11 మంది డయేరియాతో ఆసుపత్రిలో చేరారని వివరించారు. కేవలం ఆరుగురు మాత్రమే ఉయ్యూరు మున్సిపాల్టీ పరిధిలో ఉన్నారని పేర్కొన్నారు. వీరందరి ఆరోగ్యం నిలకడగా ఉందని స్పష్టం చేశారు. అయితే ఓ వ్యక్తి ఆగస్టు 17వ తేదీన గుండె పోటు సమస్యతో ఆసుపత్రిలో చేరి మృతి చెందారని మంత్రి నారాయణ తెలిపారు. ఆ వ్యక్తి మృతికి, డయేరియాకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఉయ్యూరు మున్సిపాలిటీ ద్వారా సరఫరా చేసే నీటి లైన్‌కు, ఇతర గ్రామాల్లోని నీటి సరఫరా లైన్లకు సంబంధం లేదని వివరించారు. డయేరియాకు కారణం మున్సిపల్ పైప్ లైన్ కాలుష్యమా?.. లేక ఆర్వో ప్లాంట్ల సమస్యా? అనేది తేలాల్సి ఉందని అన్నారు. ప్రాథమిక పరీక్షల ప్రకారం తాగు నీటిలో ఎలాంటి బ్యాక్టీరియా లేదని తేలిందని మంత్రి నారాయణ వివరించారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లోని పాత పైప్‌లైన్లను మారిస్తున్నామని చెప్పారు. ఉయ్యూరుకు రూ. 98 కోట్లతో అమృత్ 2.0 కింద పనులు చేపడు తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. మంత్రి నారాయణ వెంట ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, జేసీ నవీన్ ఉన్నారు.

## పెల్లెట్ గన్ బాధితుడికి
# న్యాయం చేయాలి

– నిరసనకు దిగిన రాహుల గాంధీ



న్యూఢిల్లీ, ఆగష్టు 21 : పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు

2 లో

## బోటు ఆచూకీ దొరికే వరకు
# సెర్చ్ ఆపరేషన్ ఆపేది లేదు



2 లో

ఆగష్టు 21 : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి 'ముత్యాలమ్మ' (IND-AP-E8-MO-135) బోటులో ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. ఒడిశాలోని పారాదీప్ తీరం వద్ద ఒక పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం నిరంతరం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చే వరకు అన్ని మార్గాల్లోనూ సెర్చ్ ఆపరేషన్ ఆపే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ గాలింపు చర్యల కోసం ఏకంగా 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక ప్రత్యేక హెలికాప్టర్‌ను రంగంలోకి దించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గల్లంతైన బోటు వివరాలను మయన్మార్, పోర్ట్‌బ్లెయిర్, బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ అధికారులకు కూడా పంపించామని.. సరిహద్దు తీరప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలని

## సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు
# నో క్లియరెన్స్..

స్పందించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఆగష్టు 21 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్



2 లో

# సభను ఎదుర్కొనే దమ్ములేకే ముఖం చాటేశారు

## ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

అమరావతి, ఆగష్టు 21 : సభను ఎదుర్కొనే దమ్ము లేకే 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేశారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. జీతాలు తీసుకుంటూ ప్రజా సమస్యలను గాలికొదిలేయడం సరికాదన్నారు. సభను ఎదుర్కొనే దమ్ము లేకే వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేవాలయం లాంటి అసెంబ్లీకి వచ్చి ప్రజల తరపున మాట్లాడే ధైర్యం లేక అసెంబ్లీ నుంచి పారిపోయి పులివెందుల పిల్లుల్లా మారారని విమర్శించారు. నాలుగు రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో



2 లో

# శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



గుంటూరు, ఆగస్టు 21 : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ నెల 22, 23 తేదీలలోనూ, 29, 30 తేదీల్లోను ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.ఓ) ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితా బి.ఎల్.ఓల వద్ద లభ్యంగా ఉందని, ఓటర్లు తమ ఓటు వివరాలను ముసాయిదా ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకొనుటకు, వివరాల్లో మార్పులు, చేర్పులు, సవరణలు చేయుటకు సంబంధిత పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓలను సంప్రదించి ఫారం 6, 7 లేదా 8 అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును పదిలపరచుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి వచ్చే వారికి స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జిల్లాలో నాలుగు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు..!

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఆగస్టు 121 : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ(ఎస్.ఐ.ఆర్.)లో భాగంగా ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార, నమోదు శిబిరాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు.. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ నాలుగు రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండనున్నారు. ముసాయిదా ఓటరు జాబితాలు, ఏఎస్‌డీడీ జాబితాలను పరిశీలించేందుకు, సందేహాలను నివృత్తి చేసేందుకు, అవసరమైన దరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా 18--19 ఏళ్ల యువ ఓటర్లను పెద్ద సంఖ్యలో నమోదు చేయడంతో పాటు, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన పౌరులను ఓటర్లుగా చేర్చేందుకు ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన 6, 7, 8, 8ఏ దరఖాస్తు పత్రాలను పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రత్యేక శిబిరాలపై జిల్లాస్థాయి నుంచి పోలింగ్ కేంద్రాల స్థాయి వరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఇందుకోసం ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో పాటు స్థానికంగా ఇతర ప్రచార మార్గాలను కూడా వినియోగించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. శిబిరాల నిర్వహణను జిల్లా ఎన్నికల అధికారి స్వయంగా పర్యవేక్షించడంతో పాటు, ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రత్యేక శిబిరాల్లో బీఎల్ఓలు గైర్హాజరైతే తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సివుంటుందన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో భాగంగా జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ కాలం కొనసాగుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు.

# సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు నో క్లియరెన్స్.. స్పందించిన కేంద్రం

పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించనుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొలుత రాహుల్ గాంధీ కాన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్‌లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పె÷-లలెట్ గన్‌తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్‌పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.

# సభను ఎదుర్కొనే దమ్ములేకే ముఖం చాటేశారు: ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

అర్థవంతమైన చర్చ జరిగిందని, సభ 25 గంటల 15 నిమిషాల పాటు కొనసాగిందని తెలిపారు. ఈ సమావేశాల్లో 103 మంది సభ్యులు ప్రసంగించారని, 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు కూడా హాజరై ఉంటే మరో 11 మంది ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉండేదని జీవీ ఆంజనేయులు అన్నారు. డీఎస్సీ అంశంపై మంత్రి నారా లోకేశ్ సభలో వెల్లడించిన వాస్తవాలతో వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ అయిందని జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమాధానం చెప్పాల్సి వస్తుందనే భయంతోనే వైసీపీ నేతలు తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కున్నారని ఆరోపించారు. మరోవైపు శాసనమండలిలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించిన ఆయన.. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చకు వైసీపీ ఎమ్మెల్యేలు ముందుకు రావాలని సూచించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులుగా సభకు హాజరై తమ వాదన వినిపించాల్సిన బాధ్యత వారిపై ఉందని స్పష్టం చేశారు.

# బోటు ఆచూకీ దొరికే వరకు సెర్చ్ ఆపరేషన్ ఆపేది లేదు

అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కేంద్ర కోస్ట్‌గార్డ్, నేవీ అధికారులతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తోందని తెలిపారు. ఈ నెల 24 తర్వాత కొత్త అధికారి బాధ్యతలు చేపట్టినప్పటికీ గాలింపు చర్యలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయని మంత్రి అచ్చెన్న వెల్లడించారు. మత్స్యకారుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం వారి రక్షణకు అన్ని విధాలుగా కట్టుబడి ఉందని మంత్రి భరోసా కల్పించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు 'రైజ్' కార్యక్రమం చుక్కానిలా నిలుస్తుంది

**- శిక్షణలో పొందిన నైపుణ్యాలను ఉపాధి, స్వయం ఉపాధిగా మలుచుకోవాలి**

**- మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తారు**

విజయవాడ, ఆగస్టు 21 : మహిళలు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలు, అనుభవాన్ని వినూత్న ఆలోచనలతో మేళవించి వివిధ ఉత్పత్తులను తయారు చేసి, వాటిని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు 'రైజ్' కార్యక్రమం చుక్కానిలా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో నిర్వహించిన క్రాఫ్ట్ అండ్ ఆర్ట్స్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ మినీ ఎక్స్‌పోను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఢిల్లీ నుండి వచ్చిన ఓడిఓపి అధికారి ఇషాదీప్ సింగ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో ప్రతి మహిళ తనకంటూ ఒక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుని స్వసక్తితో ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మహిళ ఆర్థికంగా బలపడినప్పుడు కుటుంబానికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడంతో పాటు, కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత జీవనశైలి అధిక ఖర్చులతో ముడిపడి ఉందని, కుటుంబ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగంలో ఏదో ఒక పనిని ఉపాధిగా లేదా వ్యాపకంగా చేపట్టి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. మహిళల కలలను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయల రుణాలను అందిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు చిన్నతరహా వ్యాపారాలను ప్రారంభించడంతో పాటు, తాము నేర్చుకున్న నైపుణ్యాలకు అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చన్నారు. ప్రతి మహిళ ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండేలా రైజ్ కేంద్రంలో వివిధ రకాల శిక్షణా కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు కేవలం శిక్షణతో ఆగిపోకుండా, తమ నైపుణ్యాలను ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, బ్రాండింగ్ తదితర అంశాలతో అనుసంధానం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన, వాటి ఉత్పత్తి వ్యయం, విక్రయ ధర, మార్కెటింగ్ విధానం, బ్రాండింగ్, ఉత్పత్తులకు లభిస్తున్న ఆదరణ తదితర అంశాలపై మహిళలతో చర్చించారు. ఉత్పత్తుల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులను రూపొందించాలని సూచించారు. మంచి ఉత్పత్తి తయారీతో పాటు దానికి సరైన మార్కెటింగ్, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, బ్రాండింగ్ ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. రైజ్ కేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకుని తమలోని ప్రతిభను వెలికితీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఆదాయ వనరులుగా మార్చుకుని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, ఆర్థిక సహకారం అందించడం ద్వారా వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, రైజ్ మేనేజర్ బి. తేజస్విని, డీఆర్‌డీఏ సిబ్బంది, రైజ్ కేంద్రం సిబ్బంది, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసుల ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు

నెల్లూరు, ఆగస్టు 15 : జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, ఐపీఎస్., ఆదేశాలతో శక్తి యాప్, ఆపరేషన్ చిన్నారి తల్లి, ఆపరేషన్ దండాయనపై విస్తృత ప్రచారం మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పీ గారి ఆదేశాలు మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జష్ట సౌజన్య గారి సూచనలుతో జిల్లా వ్యాప్తంగా శక్తి యాప్, ఆపరేషన్ చిన్నారి తల్లి మరియు ఆపరేషన్ దండాయన కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేక శక్తి బృందాలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలలో మహిళలు, విద్యార్థినులు, తల్లిదండ్రులు మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. ఈ సందర్భంగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానం, యాప్‌లోని భద్రతా ఫీచర్లు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే విధానం మరియు యాప్ ద్వారా పోలీసులు తక్షణ సహాయం అందించే విధానాన్ని ప్రజలకు వివరించారు. ఆపద సమయంలో శక్తి యాప్‌ను వినియోగించడం ద్వారా వేగవంతమైన పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిరోధం, పోక్సో చట్టం (గూజూూూూఖ్) అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. "చిన్నారుల రక్షణ కుటుంబ బాధ్యత మాత్రమే కాదు, సమాజం మొత్తం బాధ్యత." అనే సందేశంతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 112, చిన్నారుల రక్షణ మరియు సహాయం కోసం 1098, సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచించారు. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసు శాఖ అందిస్తున్న భద్రతా సేవలు, సాంకేతిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ణతీ. అజిత వేజెండ్ల, ప్రజలకు పిలుపునిచ్చారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యోదంతంపై జిల్లా పాఠశాలల ఉపాధ్యాయులు యాజమాన్యాల ర్యాలీ

**- నల్గొండ జిల్లాలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యోదంతంపై కదం తొక్కిన పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు --- ఈ ఉదంతం విద్యావ్యవస్థ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోందన్న యాజమాన్యాలు --- పరిస్థితులు ఇలానే ఉంటే ఈ వృత్తిలో కొనసాగలేమంటున్న ఉపాధ్యాయులు**







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల నల్గొండ జిల్లాలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ హత్య చేసిన సంఘటనను నిరసిస్తూ "ట్రెస్మా" (తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేటు స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ఖమ్మం నగర వీధుల్లో శుక్రవారం కదం తొక్కారు. తొలుత ఈ ర్యాలీని ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు ప్రారంభించారు. సమాజంలోని సమస్త రంగాలకు నైపుణ్యం కలిగిన మేధావులను తయారు చేసి అందించే గురువులపై జరుగుతున్న దమనకాండకు ఆగ్రహించిన ఉపాధ్యాయులతో పాటు పాఠశాలల యాజమాన్యాలు ఉద్యమించాయి. మునుముందు ఇంకా విపరీత పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఏదో ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రాకపోతే భారతదేశంలో విద్యా వ్యవస్థ అనేది ఉండదనే హెచ్చరికను తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కార్యకమంలో ఖమ్మం ట్రెస్మా అధ్యక్షులు గుర్రం కాంతారావు, కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, కోశాధికారి యెలిశెట్టి నాసరయ్య, ట్రెస్మా రాష్ట్ర నాయకులు కేసా వీరన్న, ఐ.వి.రమణారావు, పి.రవి మారుత్, కొండపల్లి శశిధర్ రెడ్డి,కోటగిరి ప్రవీణ్,కందుల శంకరయ్య, ఇస్మాయిల్,అంజన్ బాబు జిల్లా నాయకులు సంక్రాంతి రవికుమార్,మహ్మద్ అజారుద్దీన్,కె.వెంకటేశ్వరరావు,కె.ఉమాశంకర్, కెనారాయణరావు, వి.నాగార్జున, కె.మహేష్, పి.శ్రీనివాసరావు, జి.సౌభాగ్య, షేక్.హుస్సేన్, కె.భాస్కర్, యన్.ప్రకాశరావు, వి.ఉపేందర్, ఏ.నందీవ్ కుమార్,యస్.శ్రీవిద్య పాలేరు డివిజన్ ట్రస్మా నాయకులు పి.శివకృష్ణ, వి.శ్రీనివాస్, వైరా నాయకులు బి.కిరణ్, ఖమ్మం డివిజన్ ట్రస్మా నాయకులు జాఫర్ మతిన్, హరిబాబు,మోహన్ రెడ్డి, టి.వి.అప్పారావు,కార్తీక్, కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ప్రత్యేక అతిథులుగా జె.యన్.టి.యు పాలకమండలి సభ్యులు కాటేపల్లి నవీన్ బాబు, జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా శేషగిరి హాజరయ్యారు.

# రాయలచెరువు సరస్వతి విద్యామందిరంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం, మొక్కల పెంపకం






యాడికి ఆగస్టు 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని రాయల చెరువు గ్రామంలో గల సరస్వతి విద్యా మందిరం స్కూల్ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రత వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడాలనే సంకల్పంతో ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో దాదాపు 50 రకాల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతి విద్యా మందిరంలో చదివే విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలుగుతారని కొనియాడారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా, క్రమశిక్షణ కలిగిన వారిగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు తమ క్లబ్ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల డిజిటల్ విద్యకు ఊతమిచ్చేలా రాయలచెరువు ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఉదారత చాటుకుంటూ స్కూల్‌కు ఒక కంప్యూటర్‌ను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ బోర్డు అధ్యక్షుడు గుంటూరు ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రసాద్, సత్యనారాయణ, శేషానంద రెడ్డి, రామకృష్ణ, చల్లా సూర్యనారాయణ, మురళీకృష్ణ, రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# సెప్టెంబర్ 13న రాష్ట్రస్థాయి పాటల పోటీలు ఔత్సాహిక గాయనీ గాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి

ఒంగోలు, ఆగష్టు 22, నేటి శుభోదయ ::: గాన గంధర్వులు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం 6వ వర్ధంతి (సెప్టెంబర్ 25)ని పురస్కరించుకుని బాలు కళా స్రవంతి ఆధ్వర్యంలో ద్వితీయ రాష్ట్రస్థాయి పాటల పోటీలను సెప్టెంబర్ 13న నిర్వహించనున్నట్లు సంస్థ కార్యవర్గ కమిటీ తెలిపింది. స్థానిక లక్కీ స్టూడియోలో నిర్వహించిన కార్యక్రమంలో పోటీలకు సంబంధించిన బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. మరో ముగ్గురు ప్రతిభావంతులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన ఔత్సాహిక గాయనీ గాయకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ గడువు సెప్టెంబర్ 12వ తేదీ సాయంత్రం 5 గంటలతో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్నవారుకరపత్రాలను ట్రాన్స్కో డీఈ సుధీర్, ఎక్సైజ్ సీఐ సుకన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలు కళా స్రవంతి అధ్యక్షులు నక్కా సుకుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 13వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పాటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో ప్రథమ విజేతకు రూ.5,000 నగదు బహుమతి, ద్వితీయ విజేతకు రూ.3,000, తృతీయ విజేతకు రూ.2,000 నగదు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. మరో ముగ్గురు ప్రతిభావంతులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన ఔత్సాహిక గాయనీ గాయకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ గడువు సెప్టెంబర్ 12వ తేదీ సాయంత్రం 5 గంటలతో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 99890 06094, 94405 02724, 7013445451 నంబర్లను సంప్రదించాలని కోరారు. అదేరోజు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ప్రారంభమయ్యే సినీ సంగీత విభావరిలో విజేతలకు బహుమతిబహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. మరో ముగ్గురు ప్రతిభావంతులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున



ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన ఔత్సాహిక గాయనీ గాయకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ గడువు సెప్టెంబర్ 12వ తేదీ సాయంత్రం 5 గంటలతో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ప్రదానం జరుగును. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో బాలు కళా స్రవంతి అధ్యక్షులు నక్కా సుకుమార్‌తో పాటు మనోహర్, ఎస్.కే. బాబు, నాగేశ్వరమ్మ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి మందిరంలో వైభవంగా వరలక్ష్మి వ్రతములు సమితి కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు





ఒంగోలు, నేటి శుభోదయ : శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముంగమూరు రోడ్ గాంధీనగర్‌లోని శ్రీ సత్యసాయి మందిరంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతములు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా పురోహితులు వంశీకృష్ణ శాస్త్రోక్తంగా మహిళలచే సామూహికంగా శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహింపజేశారు. అనంతరం వరలక్ష్మి వ్రతం ప్రాశస్త్యాన్ని వివరించారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహంతో సకల సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, ఆరోగ్యం లభిస్తాయని హిందూ ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయని తెలిపారు. కోరిన వరాలను ప్రసాదించే తల్లిగా లక్ష్మీదేవిని పూజిస్తూ, దీర్ఘకాలం సుమంగళిగా వర్ధిల్లాలని మహిళలు ఈ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని వివరించారు. సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమంలో మహిళా భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తిగీతాలు, భజన పాటలను ఆలపించారు. కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, యువదళ్ సభ్యులు సమన్వయంతో నిర్వహించారు.

# నూతన ఎమ్మెల్సీ రమాదేవికి జిల్లాలో ఘన స్వాగతం





ఆగస్టు 21 నేటి శుభోదయ నూతన ఎమ్మెల్సీ వడ్డె దళవాయి రమాదేవికి అనంతపురం జిల్లాలో ఘన స్వాగతం లభించింది. ఎవరూ ఊహించని విధంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకున్న రమాదేవి.. తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా వడ్డెర్లు, బీసీలు, టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి, బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికాతో కలిసి నగరంలో భారీ ర్యాలీ బీసీల్లో అట్టడుగు వర్గానికి చెందిన నాకు అవకాశం ఇచ్చారు.. రమాదేవి వడ్డెర్ల సమస్యలపై చట్ట సభలో వాణి వినిపిస్తానన్న రమాదేవి పార్టీలో క్రమశిక్షణగా, బాధ్యతగా పని చేస్తే పదవులు వస్తాయి. బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలన్న దగ్గుపాటి అనంతపురం, బీసీలపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభిమానం.. ఎంపీ అంబికా అనంత పురం బ్యూరో ఎంపీ అంబికా, కుటుంబ సభ్యులతో కలిసి గుత్తి లోని బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి వడ్డెర్లు, బీసీ నేతలతో కలసి అనంతపురం నగరానికి వచ్చారు. తపోవనం వద్ద వడ్డెర్లు, బీసీలు భారీ గజమాలతో స్వాగతం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే, ఎంపీతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ బీసీల్లో అట్టడుగున ఉన్న వడ్డెర కులానికి చెందిన నాకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఉన్న నాకు ఈ అవకాశం రావడంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి ఎంతో ఉందని.. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నా వడ్డెర కులస్థులు నా వెన్నంటే ఉండి ప్రోత్సహించారని.. కచ్చితంగా వారి కోసం పని చేస్తానని ఆమె చెప్పారు. వారికి ఏ కష్టం ఆడబిడ్డగా ముందుంటానని.. చట్టసభలో మా వాణి వినిపిస్తానని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం ఆడబిడ్డకు ఎమ్మెల్సీగా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలన్నది మరోసారి నిరూపించారన్నారు. రమాదేవి గతంలో యూనిట్ ఇన్ ఛార్జిగా, అంగన్వాడీ సంఘం పార్లమెంట్ అధ్యక్షురాలిగా పని చేశారన్నారు. ఒకటిన్నర సంవత్సరం నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఎంతో కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఏపని ఇచ్చినా వందశాతం పూర్తి చేస్తున్నారన్నారు. డోర్ టూ డోర్ కార్యక్రమం కూడా 95శాతం పూర్తి చేశారన్నారు. పార్టీలో క్రమశిక్షణ, బాధ్యతగా ఉంటే ఎవరికైనా పదవులు వస్తాయని చెప్పడానికి రమాదేవి నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లతో పాటు 38వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించారన్నారు. ఇటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు ఉంటే అందులో బీసీలకు ఒకరికి అవకాశం ఇచ్చారన్నారు. మొదటి నుంచి అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. అందులో భాగంగా ఈసారి బీసీ మహిళకు ఎమ్మెల్సీ అన్నది చిన్న విషయం కాదన్నారు. ఒక సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జి వడ్డెర కులానికి చెందిన మహిళకు పిలిచి అవకాశం ఇచ్చారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వడ్డెర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. పని చేస్తున్నారన్నారు. ఏపని ఇచ్చినా వందశాతం పూర్తి చేస్తున్నారన్నారు. డోర్ టూ డోర్ కార్యక్రమం కూడా 95శాతం పూర్తి చేశారన్నారు. పార్టీలో క్రమశిక్షణ, బాధ్యతగా ఉంటే ఎవరికైనా పదవులు వస్తాయని చెప్పడానికి రమాదేవి నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లతో పాటు 38వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించారన్నారు. ఇటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు ఉంటే అందులో బీసీలకు ఒకరికి అవకాశం ఇచ్చారన్నారు. మొదటి నుంచి అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. అందులోఇప్పటికే పట్టణాల్లో 33.33శాతం, గ్రామాల్లో 34శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించారన్నారు. మేమంతా ఐకమత్యంగా చట్టసభల్లో పని చేసి.. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని ఎంపీ అంబికా తెలిపారు.

# రాఘవేంద్ర కాలనీ పరిధిలో ఘనంగా 'డోర్ టు డోర్' ప్రచార కార్యక్రమం





యాడికి ఆగస్టు 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ పరిధిలో శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ 'డోర్ టు డోర్' (ఇంటింటి ప్రచారం) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డులోని ప్రతీ వీధిలోనూ, ప్రతీ గడపకూ తిరుగుతూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించిన వివరాలను వారికి సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రజలతో ముఖాముఖి సంభాషిస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రజలందరూ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటిస్తుండటం పట్ల నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజల మధ్య ఉంటూ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, యాడికి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చందగాని ఆదినారాయణ, మండల మైనార్టీ అధ్యక్షుడు మునిమడుగు సుభాన్, యూనిట్-20 ఇంచార్జ్ చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, 71వ బూత్ ఇంచార్జ్ దాసరి రామచంద్ర, 72వ బూత్ ఇంచార్జ్ పళ్ళ శివశంకర్, 70వ బూత్ ఇంచార్జ్ లక్ష్మణ్, ఆంజనేయులు, ఎల్లపు రమణ తదితరులు పాల్గొన్నారు..

# 1001 దీపాలతో 'దీపలక్ష్మి'గా అమ్మవారి అలంకరణ



యాడికి ఆగస్టు 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో గల శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 1001 దీపాలతో 'దీపలక్ష్మి' రూపంలో శోభాయమానంగా అలంకరించారు. ఆర్యవైశ్య మహిళలు తమ ఇళ్ల నుంచి రెండు దీపాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక హారతులు సమర్పించారు. అనంతరం ఆ దీపకాంతుల నడుమ అమ్మవారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు కోలాటాలు, నృత్యాలతో అమ్మవారికి ఘనంగా ఆహ్వానం పలికారు. "జై వాసవి మాత.. జై జై వాసవి మాత" స్మరణలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వారికి సంఘం ప్రతినిధులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు..

# సామాన్య కార్యకర్తకు సముచిత గౌరవం.. రమాదేవి ఎంపిక ఓ ఆదర్శం

అనంత పురం బ్యూరో ఆగస్టు 21 నేటి శుభోదయ రాజకీయాల్లో పదవులు కేవలం అధికారానికి ప్రతీకలు కావు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తలను గుర్తించి, వారికి సముచిత గౌరవం కల్పించినప్పుడే ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది. ఈ విలువలకు అద్దం పట్టేలా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దళవాయి రమాదేవి ఎంపిక కావడం అభినందనీయం. రాజకీయ వారసత్వం లేదు.. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల కోసం పోరాటం రమాదేవి రాజకీయ కార్యకర్తగానే కాకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నాయకురాలిగా కూడా గుర్తింపు పొందారు. అనంతపురం లోక్‌సభ నియోజకవర్గ అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలిగా పనిచేస్తూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో తన వంతు కృషి చేశారు. సమాజంలోని క్షేత్రస్థాయి వర్గాలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడటం ద్వారా ప్రజా నాయకత్వానికి అవసరమైన నిబద్ధతను ఆమె ప్రదర్శించారు. మహిళా సాధికారతకు ప్రతీక తెలుగు మహిళా విభాగంలోనూ రమాదేవి చురుకైన పాత్ర పోషించారు. అనంతపురం తెలుగు మహిళా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ మహిళలను రాజకీయంగా చైతన్యపరచడంలో, వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కృషి చేశారు. ఒక సాధారణ మహిళ పారీ. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే కార్యకర్తల సేవలను కూడా గుర్తించడం అవసరం. రమాదేవి ఎంపిక ద్వారా కష్టపడే కార్యకర్తలకు పార్టీ నాయకత్వం ప్రాధాన్యత ఇస్తుందనే సానుకూల సందేశం వెళ్లింది. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల కోసం పోరాటం రమాదేవి రాజకీయ కార్యకర్తగానే కాకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నాయకురాలిగా కూడా గుర్తింపు పొందారు. అనంతపురం లోక్‌సభ నియోజకవర్గ అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలిగా పనిచేస్తూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో తన వంతు కృషి చేశారు. సమాజంలోని క్షేత్రస్థాయి వర్గాలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడటం ద్వారా ప్రజా నాయకత్వానికి అవసరమైన నిబద్ధతను ఆమె ప్రదర్శించారు. మహిళా సాధికారతకు ప్రతీక తెలుగు మహిళా విభాగంలోనూ రమాదేవి చురుకైన పాత్ర పోషించారు. అనంతపురం తెలుగు మహిళా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ మహిళలను రాజకీయంగా చైతన్యపరచడంలో, వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కృషి చేశారు. ఒక సాధారణ మహిళ పార్టీ వ్యవస్థలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ శాసనమండలి స్థాయికి ఎదగడం మహిళా సాధికారతకు మంచి ఉదాహరణ. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలంటే ఇలాంటి క్షేత్రస్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కుటుంబ ప్రేరణ ఉన్నా.. తనదైన గుర్తింపు



రమాదేవి భర్త దళవాయి వెంకటానారాయణ కూడా తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ ప్రస్తుతం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భర్త రాజకీయ అనుభవం, ప్రోత్సాహం ఆమె రాజకీయ ప్రస్థానానికి తోడ్పడి ఉండవచ్చు. అయితే రమాదేవి మాత్రం తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును క్షేత్రస్థాయి కార్యకర్తగా సంపాదించుకున్నారు. కుటుంబ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకోవడం కంటే ప్రజలతో మమేకమై, పార్టీ కోసం నిరంతరం పనిచేయడం ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవడం ఆమె ప్రత్యేకత. బీసీ మహిళకు గౌరవం రమాదేవికి బీసీ మహిళా ప్రతినిధిగా ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం సామాజిక ప్రాతినిధ్య పరంగానూ ప్రాధాన్యత కలిగిన నిర్ణయం. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి చెందిన సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్న మహిళకు పెద్దల సభలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామనే సందేశం వెలువడింది. శాసనమండలిలో వివిధ సామాజిక వర్గాలకు, క్షేత్రస్థాయి అనుభవం ఉన్న వ్యక్తులకు ప్రాతినిధ్యం లభించినప్పుడే పెద్దల సభ మరింత సమగ్రంగా ప్రజల సమస్యలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. చంద్రబాబు నిర్ణయానికి అభినందనలు కష్టపడే కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ రాజకీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. దళవాయి రమాదేవిని గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందనే నమ్మకాన్ని నాయకత్వం మరింత బలపరిచింది. పదవులు శాశ్వతం కావు. కానీ ఒక కార్యకర్తగా చేసిన సేవకు లభించే గౌరవం మాత్రం జీవితాంతం నిలిచిపోతుంది. రమాదేవికి దక్కిన ఈ అవకాశం ఆమె ఒక్కరి విజయమే కాదు.. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ప్రతి సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం. అయితే రమాదేవి మాత్రం తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును క్షేత్రస్థాయి కార్యకర్తగా సంపాదించుకున్నారు. కుటుంబ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకోవడం కంటే ప్రజలతో మమేకమై, పార్టీ కోసం నిరంతరం పనిచేయడం ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవడం ఆమె ప్రత్యేకత. బీసీ మహిళకు గౌరవం రమాదేవికి బీసీ మహిళా ప్రతినిధిగా ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం సామాజిక ప్రాతినిధ్య పరంగానూ ప్రాధాన్యత కలిగిన నిర్ణయం. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి చెందిన సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్న మహిళకు పెద్దల సభలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామనే సందేశం వెలువడింది. శాసనమండలిలో వివిధ సామాజిక వర్గాలకు, క్షేత్రస్థాయి అనుభవం ఉన్న వ్యక్తులకు ప్రాతినిధ్యం లభించినప్పుడే పెద్దల సభ మరింత సమగ్రంగా ప్రజల సమస్యలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. చంద్రబాబు నిర్ణయానికి అభినందనలు కష్టపడే కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ రాజకీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. దళవాయి రమాదేవిని గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందనే నమ్మకాన్ని నాయకత్వం మరింత బలపరిచింది. పదవులు శాశ్వతం కావు"పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ఏదో ఒక రోజు గుర్తింపు తప్పక లభిస్తుంది" ఉన్న మహిళకు పెద్దల సభలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామనే సందేశం వెలువడింది. శాసనమండలిలో వివిధ సామాజిక వర్గాలకు, క్షేత్రస్థాయి అనుభవం ఉన్న వ్యక్తులకు ప్రాతినిధ్యం లభించినప్పుడే పెద్దల సభ మరింత సమగ్రంగా ప్రజల సమస్యలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. చంద్రబాబు నిర్ణయానికి అభినందనలు కష్టపడే కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ రాజకీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. దళవాయి రమాదేవిని గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల కోసం పోరాటం రమాదేవి రాజకీయ కార్యకర్తగానే కాకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నాయకురాలిగా కూడా గుర్తింపు పొందారు. అనంతపురం లోక్‌సభ నియోజకవర్గ అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలిగా పనిచేస్తూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో తన వంతు కృషి చేశారు. సమాజంలోని క్షేత్రస్థాయి వర్గాలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడటం ద్వారా ప్రజా నాయకత్వానికి అవసరమైన నిబద్ధతను ఆమె ప్రదర్శించారు. మహిళా సాధికారతకు ప్రతీక తెలుగు మహిళా విభాగంలోనూ రమాదేవి చురుకైన పాత్ర పోషించారు. అనంతపురం తెలుగు మహిళా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ మహిళలను రాజకీయంగా చైతన్యపరచడంలో, వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కృషి చేశారు. ఒక సాధారణ మహిళ పారీఅభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందనే నమ్మకాన్ని నాయకత్వం మరింత బలపరిచింది. పదవులు శాశ్వతం కావుపార్టీ కోసం పనిచేసిన ఒక సాధారణ కార్యకర్తను గుర్తించి గౌరవించడం ద్వారా ఆయన మంచి రాజకీయ సంప్రదాయానికి మరింత బలం చేకూర్చారు. దళవాయి రమాదేవి కి మరోసారి హృదయపూర్వక అభినందనలు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం





యాడికి ఆగస్టు 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని సంత మార్కెట్ నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సామూహిక శ్రీ వరలక్ష్మి దేవి వ్రత మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు శాస్త్రోక్తంగా, మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను జరిపించారు. ఈ సామూహిక వ్రతంలో సుమారు వంద మందికి పైగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. వ్రత క్రతువు పూర్తయిన తర్వాత అమ్మవారికి దివ్యమైన మంగళహారతులు సమర్పించారు. ఈ సందర్భంగా తొగటవీర క్షత్రియ ప్రముఖులు అమ్మవారి నామస్మరణలు చేస్తూ, దేవి మహిమలను చాటే పద్యాలను శ్రావ్యంగా ఆలపించడంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. కార్యక్రమం ముగింపులో వ్రతంలో పాల్గొన్న నోముదార్లకు, విచ్చేసిన భక్తులందరికీ ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఐదు రకాల తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు

# సౌరశక్తీ వినియోగం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రయోజనం







విజయవాడ, ఆగష్టు 21 నేటి శుభోదయ : శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో భౌతిక శాస్త్రం విభాగంలో, ఇక్యాక్ వారితో కలిసి "పవరింగ్ ఎ గ్రీనర్ టుమారో ఫర్ ది నెక్స్ట్ జనరేషన్ " అనే అంశంపై సోలార్ ఎనర్జీ అవేర్నెస్ వెబినార్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంబీ సోలార్ హబ్ నుండి ఎం . రత్న ప్రభాకర్ , స్ట్రాటెజిక్ హెడ్ దివ్యకాష్ , ఎంబీ సోలార్ హబ్ కోర్ టీం సభ్యులు పూజిత , ఆపరేషన్స్ హెడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు్తి వినియోగం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రయోజనం కలుగుతుందని, మరింత సౌరశక్తి వినియోగం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులలో ప్రశ్నల కార్యక్రమం నిర్వహించారు, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి . వి . దుర్గావతి మాట్లాడుతూ సౌరశక్తి వినియోగం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రయోజనం కలుగుతుందని, మరింత సౌరశక్తి వినియోగం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతిక దీ విభాగం హెచ్. ఓ. డి. ఎ . రామలక్ష్మి పాల్గొన్నారు. అలాగే, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు ఎస్. ఎన్. సునీత , డి . నీరజ మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రముఖ నటి షావుకారు జానకి కన్నుమూత



చెన్నై, ఆగస్టు 21 నేటి శుభోదయ : ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి (94) కన్నుమూశారు. చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతూ తుది శ్వాసవిడిచారు. ఆమె గత కొంత కాలంగా శ్వాసకోశ, వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల మరోసారి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆమె కన్నుమూశారు. షావుకారు జానకి .. ప్రముఖ నటి కృష్ణకుమారికి జానకి చెల్లెలు. ఆంధ్రప్రదేశ్లోని రాజమహేంద్రవరంలో 1931 డిసెంబర్ 12న జన్మించారు. చిన్నతనంలోనే నాటకాల్లో పలు పాత్రలు పోషిస్తూ కెరీర్ ప్రారంభించారు. 11 ఏళ్లకు రేడియోలో ఒక తెలుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. 1949లో 'రక్షా రేఖ' సినిమాతో చలనచిత్ర రంగంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత 1950లో 'షావుకారు' సినిమా హిట్ కావడంతో ఆమెకు షావుకారు జానకిగా పేరు వచ్చింది. ఆ తర్వాత అనేక సూపర్ హిట్ చిత్రాల్లో జానకి నటించారు. తెలుగు, తమిళ, కన్నడ భాషలలో సుమారు 400 చిత్రాల్లో, 3 హిందీ సినిమాల్లోనూ, ఒక మలయాళ చిత్రంలో నటించి మెప్పించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆమెను 2022లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. వద్దంటే డబ్బు', 'కన్యా శుల్కం', 'పిచ్చి పుల్లయ్య', 'రేచుక్క-పగటిచుక్క, 'రోజులు మారాయి', 'సొంతవూరు', 'జయం మనదే', 'డాక్టర్ చక్రవర్తి', 'సంసారం ఒక చదరంగం', 'తోడికోడళ్ళు', 'బాబు బంగారం', 'గీతాంజలి' ఇలా అనేక హిట్ చిత్రాలలో జానకి నటించారు. చివరి సారి 'అన్నీ మంచి శకునములే'లో ఆమె కనిపించారు.

# ఇంద్రకీలాద్రిపై రూ. 52.50 కోట్లతో నిర్మించిన 'శ్రీ కనకదుర్గ అన్నప్రసాద సదనం',



విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయ):– విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం రూ. 52.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన "శ్రీ కనకదుర్గ అన్నప్రసాద సదనం", "శ్రీ దుర్గా భవాని మహాప్రసాద భవనం" లను రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభించారు.

?అంతకుముందు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, అనంతరం ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి నూతన భవనాలను భక్తులకు అంకితం చేశారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆలయ భవిష్యత్ అభివృద్ధి, రాబోయే ఉత్సవాల ఏర్పాట్లపై కీలక అంశాలను వెల్లడించారు. ఇంద్రకీలాద్రిపై ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా నివారించేందుకు, అత్యవసర సమయాల్లో రాకపోకలు సజావుగా సాగేలా రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించి, త్వరితగతిన నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కుమ్మరి పాలెం నుంచి 700 మీటర్ల మేర ఈ ఘాట్ రోడ్డు నిర్మించేందుకు ఇప్పటికే ఆర్ అండ్ బి, ఓ కన్సల్టెన్సీ సంస్థకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కుమ్మరిపాలెంలో ఉన్న 3 ఎకరాల టీటీడీ స్థలాన్ని తీసుకుని దుర్గమ్మ భక్తుల కోసం వినియోగిస్తామని మంత్రి అన్నారు. ఆ స్థలంలో ఏడు అంతస్తుల బిల్డింగ్ నిర్మించి, అక్కడ మల్టీ లెవెల్ పార్కింగ్, భక్తుల కోసం గదులను నిర్మించి సుమారు 15 వేల మందికి ఉపయోగపడేలా బిల్డింగ్ త్వరలో నిర్మిస్తామన్నారు. దుర్గఘాట్ దగ్గర నూతన కేశఖండనశాల నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని, ఇప్పటికే సమీపంలో ఉన్న కార్పొరేషన్ స్థలాన్ని కూడా తీసుకుని భారీ కేశఖండనశాల నిర్మిస్తామన్నారు. ఇక ప్రస్తుతం ఉన్న ఘాట్ రోడ్డు మొదటి మలుపులో 25 అడుగుల ఆదిశంకరాచార్యులు విగ్రహం నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.? త్వరలో రానున్న ప్రతిష్టాత్మక 'దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు'కు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ విభాగాల సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. క్యూ లైన్లలో నిరంతర తాగునీరు, పాలు, ప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు. ?నూతన శ్రీ కనకదుర్గ అన్నప్రసాద సదనంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ తదితరులు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.

అనంతరం మహాప్రసాద భవనంలో పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని, వేద పండితుల ఆశీస్సులు పొందారు. ప్రసాద భవనంలో ఏర్పాటు చేసిన ప్రసాదం విక్రయ కౌంటర్ వద్ద నగదు చెల్లించి శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదాలను ఇప్పటికే ఆర్ అండ్ బి, ఓ కన్సల్టెన్సీ సంస్థకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కుమ్మరిపాలెంలో ఉన్న 3 ఎకరాల టీటీడీ స్థలాన్ని తీసుకుని దుర్గమ్మ భక్తుల కోసం వినియోగిస్తామని మంత్రి అన్నారు. ఆ స్థలంలో ఏడు అంతస్తుల బిల్డింగ్ నిర్మించి, అక్కడ మల్టీ లెవెల్ పార్కింగ్, భక్తుల కోసం గదులను నిర్మించి సుమారు 15 వేల మందికి ఉపయోగపడేలా బిల్డింగ్ త్వరలో నిర్మిస్తామన్నారు. దుర్గఘాట్ దగ్గర నూతన కేశఖండనశాల నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని, ఇప్పటికే సమీపంలో ఉన్న కార్పొరేషన్ స్థలాన్ని కూడా తీసుకుని భారీ కేశఖండనశాల నిర్మిస్తామన్నారు. ఇక ప్రస్తుతం ఉన్న ఘాట్ రోడ్డు మొదటి మలుపులో 25 అడుగుల ఆదిశంకరాచార్యులు విగ్రహం నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.? మంత్రి ఆనం కొనుగోలు చేశారు. శ్రీ ?కనకదుర్గ అన్నప్రసాద సదనం (రూ. 26.00 కోట్లు), మొత్తం 5,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో (సుమారు 58,125 చ.అ) నిర్మితమైన ఈ భవనంలోని మొదటి అంతస్తు భోజన శాలలో ఒకే విడతలో 800 మంది భక్తులు కూర్చుని భోజనం చేసే వసతి ఉంది. గ్రౌండ్ ఫ్లోర్లో సెంట్రల్ స్టోర్, వంట ప్రిపరేషన్ ఏరియా, వాష్రూమ్లు, మూడు వైపుల నుండి వాహనాల రాకపోకలకు వీలుగా మార్గాలు సిద్ధం చేశారు. ?శ్రీ దుర్గా భవాని మహాప్రసాద భవనం (రూ. 26.50 కోట్లు), మొత్తం 3,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో (సుమారు 38,748 చ.అ) 4 అంతస్తులుగా నిర్మించారు. గ్రౌండ్, మొదటి అంతస్తుల్లో ప్రసాదం విక్రయ కౌంటర్లు, క్యూ లైన్లు ఉండగా, రెండు, మూడవ అంతస్తులలో పులిహోర, చక్కెరపొంగలి, లడ్డూల తయారీ, ప్యాకింగ్, స్టాకింగ్ (నిల్వ) అత్యాధునిక వసతులు సమకూర్చారు. భవిష్యత్ లో రద్దీని దృష్టిలో ఉంచుకుని అత్యున్నత పరిశుభ్రత (హైజీన్) ప్రమాణాలతో వేగంగా వంటలు తయారు చేసేందుకు ఈ రెండు భవనాల్లో త్వరలోనే యాంత్రీకృత వంటశాలలను ప్రవేశపెడతామని మంత్రి తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కనకదుర్గ అన్నప్రసాద సదనం (రూ. 26.00 కోట్లు), మొత్తం 5,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో (సుమారు 58,125 చ.అ) నిర్మితమైన ఈ భవనంలోని మొదటి అంతస్తు భోజన శాలలో ఒకే విడతలో 800 మంది భక్తులు కూర్చుని భోజనం చేసే వసతి ఉంది. గ్రౌండ్ ఫ్లోర్లోకొమ్మారెడ్డి పట్టాభిరామ్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈఓ వి.కె. శీనా నాయక్, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేసిన ఘనత పువ్వాడ అజయ్ కుమార్ కే దక్కుతుంది

**---- మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్**

ఖమ్మం, ఆగష్టు 22, నేటి శుభోదయ ::: ఖమ్మం జర్నలిస్టులకు 23 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, అందుకు సంబంధించి జీవో జారీ చేసిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి, వారి చిరకాల కోరికను నెరవేర్చేందుకు పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేశారని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో 23 ఎకరాల భూమికి రాష్ట్ర కేబినెట్ నుంచి ఆమోదం తీసుకుని, ఆ స్థలాన్ని హౌసింగ్ సొసైటీకి బదలాయిస్తూ జీవో జారీ చేయించారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమం విషయంలో విఫలమైందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ తీసుకున్న చొరవ చేసిన కృషి ఫలితంగా మంజూరైన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు కేటాయించే ప్రయత్నం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రమేనని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట' గ్రీవెన్స్ ఆ క్యాడర్ మీటింగ్లో 'బొడ్డు'





కోరుకొండ, ఆగస్టు 21 (నేటి శుభోదయ); ప్రజల నుంచి వచ్చే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రీవెన్స్ ఆ క్యాడర్ మీటింగ్ నిర్వహించారు. బూరుగుపూడి గేట్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను బొడ్డు వెంకటరమణ చౌదరి గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండటం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండటం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీనిఈ సమావేశంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి



విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయ):– శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి శ్రీ కనకదుర్గ అమ్మవారిని శుక్రవారం దర్శించుకొని ఖడ్గమాల పూజలో పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

# దోమల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరం

విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయ):– విజయవాడ నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని నగరపాలక సంస్థ బయాలజీ సూర్యకుమార్ నాయక్ అన్నారు . కమిషనర్ ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జి గోపాల నాయక్ సూచనలతో బయాలజిస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినగర్లో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. నీటి నిల్వల్లో దోమల లార్వా కనిపించిన ప్రాంతాల్లో వెంటనే లార్వా నివారణ చర్యలు చేపట్టారు. దోమల లార్వా వృద్ధి చెందకుండా ఇంటి లోపల, బయట ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేలో భాగంగా ఇళ్ల పరిసరాల్లోని చిన్నచిన్న వస్తువుల్లో కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సిబ్బంది సూచించారు. ముఖ్యంగా పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, పాత బకెట్లు, కూలర్లు, వాటర్ బాటిళ్లు, టైర్లు తదితర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా ఖాళీ చేయాలని తెలిపారు. నగరంలో దోమల సమస్యను నివారించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు, కాలువల్లో పూడికతీత వంటి చర్యలు నిరంతరం చేపడుతున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ డ్రైడే పాటిస్తూ నీటి నిల్వలను తొలగించినప్పుడే దోమల ఉత్పత్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని, తద్వారా దోమల ద్వారా వ్యాపించే అనారోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇన్స్పెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# 169 మందికి రూ.2 కోట్ల 83 లక్షల విలువైన సీ.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె, సామినేని ఉదయభాను, గద్దె అనురాధ, కోలపల్లి గణేష్



విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయ):– త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీకి చెందిన అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, బిజేపీ నాయకుడు కోలపల్లి గణేష్ చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని వారు అన్నారు. పటమట–అశోక్‌నగర్‌లోని తూర్పులోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ నుంచి 169 మందికి మంజూరైన రూ.2 కోట్ల 83 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, బిజేపీ నాయకుడు కోలపల్లి గణేష్ హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా ప్రధాన మంత్రి నరేంద్రమోడి అందిస్తున్న సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిచేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమంగా అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. 169 మంది రూ.2 కోట్ల 83 లక్షల రూపాయలను సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదలకు అందచేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా పేద ప్రజలపై వైద్య చికిత్సల ఖర్చుల భారం పడకుండా వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెక్కులను అందచేస్తున్నారని చెప్పారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా లబ్ధిపొందిన ప్రతి ఒక్క కుటుంబం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలన్నారు. పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆదుకోడానికి దాతలు ముందుకు వచ్చి వారికి అండగా ఉండాలని ఎమ్మెల్యే గద్దె కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి తప్పనిసరిగా విజయం సాధిస్తుదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ సామాన్య ప్రజలకు వైద్యఖర్చులు మోయలేని భారం అవుతున్నాయని, అలాంటి ఖర్చులను కూటమి ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అందచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. తూర్పు లో ప్రతి నెలా రెండు సార్లు ఈ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా చెక్కులను అందచేయడం అభినందనీయమని చెప్పారు. ప్రతి రోజు ఉదయం ఎమ్మెల్యే గద్దె నియోజకవర్గంలోని ఏదో ఒక డివిజన్‌లో తిరుగుతూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రతి ఒక్క పౌరుడికి అందుబాటులో ఉంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉంటూ ఘనవిజయాలను అందచేయాలని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని నిధులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి తీసుకువస్తున్నారని చెప్పారు. గద్దె ను ప్రతి ఒక్క నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలని సామినేని అన్నారు. టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలోననే సి.ఎం.ఆర్.ఎఫ్. క్రింద రూ.12 కోట్లను, ఈ రోజున మరో రూ.3 కోట్లు అంటే మొత్తం రూ.15 కోట్లను సీఎంఆర్‌ఎఫ్ ద్వారా తూర్పులోని ప్రజలకు అందచేశామన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని చెప్పారు. రాజధాని అమరావతిలో వస్తున్న కంపెనీల వల్ల ఇక్కడి యువతకు ఉద్యోగాలు పొందుతారన్నారు. స్థానిక ఎన్నికలు రానున్నాయని కూటమిలోని పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలన్నారు. బీజేపీ నాయకుడు కోలపల్లి గణేష్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న కూటమిలోని పార్టీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, మేదరమెట్ల నారాయణ, చెన్నపాటి గాంధీ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, గద్దె రమేష్, దయాల శిరీషా గంధీ, రావి సౌజన్య, షేక్ షకీల, దాసరి గాబ్రియల్, పడాల గంగాధర్, రాయి రంగమ్మ, శింగంశెట్టి రమేష్, గాదిరెడ్డి అమ్ములు, కొవ్వూరి కిరణ్, కొర్ర అప్పన్న, ఎర్రబోతుల రమణ, బచ్చులకూరి అజయ్ కుమార్, పల్లి దుర్గాప్రసాద్, పడమట సతీష్ చంద్ర, నాదెళ్ల రాజేష్, కర్ణ రమేష్, గల్లా శ్రీను, పెద్ది అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నగరాల సీతారామస్వామి,



విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయ):–శ్రీ నగరాల సీతారామస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం. ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సుజనా చౌదరి, బుద్ధ వెంకన్న, కె. నాగుల్ మీరా, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను విజయవాడ లోని చిట్టినగర్ లో నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా 27 మంది నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పోతిన బేసు కంటేశ్వరుడు, గౌరవ అధ్యక్షుడిగా రాయన ఆదిబాబు, కార్యదర్శిగా తొత్తడి భారత్, కోశాధికారిగా బెవర సాయి సుధాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపి చిన్ని మాట్లాడుతూ ముందుగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు శ్రావణ శుక్రవారం రోజున ప్రమాణ స్వీకారం చేయడం నిజంగా పాలకమండలి అదృష్టమని ఇది ఒక గొప్ప విషయమని అన్నారు నగరాల గురించి చెప్పుకోవాలంటే చాలా ఉందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నగరాల పాత్ర అత్యంత కీలకమైనదని ఎంపీగా తన గెలుపు స్థానిక ఎమ్మెల్యే గెలుపులో కూడా నగరాల పాత్ర మరువలేనిదని తెలియజేశారు నగరాల సామాజిక వర్గం నుండి ఎందరో మంది గొప్ప నాయకులు వచ్చారని మరిపిళ్ల చిట్టిబాబు నూతన పెద్ద విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ప్రభుత్వం ఇస్తున్న అన్ని అవకాశాలను స్థానిక ఎమ్మెల్యే కూడా కలుపుకొని మరిన్ని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు నగరాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వంతో పాటు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటామని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో భక్తులు, నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# క్రీడాకారుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ సెల్ లక్ష్యం

**- రాష్ట్ర చైర్మన్ జివివిఎస్ కమలాకర్ రావు**

**- నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ కు ఘన స్వాగతం**





అనంతపురం బ్యూరో ఆగస్టు 21 నేటి శుభోదయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ స్పోర్ట్స్ సెల్ విభాగం బలోపేతం చేయుటకు రాష్ట్ర చైర్మన్ జివివిఎస్ కమలాకర్ రావు ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యటనలో భాగంగా శుక్రవారం అనంతపురం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉదయం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్, జూనియర్ కాలేజ్ ల నందు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి తో కలిసి స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో పలు , క్రీడాకారుల కోచ్ లతో నేరుగా కలసి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్రీడకారుల సమస్యలను పరిష్కార మార్గం చూపుతూ వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ద్వారా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయమునకు విచ్చేసిన ఆయనకు అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, శాలువా పూలహారాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు, స్పోర్ట్స్ సెల్ ప్రతినిధులు మరియు కార్యకర్తలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ జివివిఎస్ కమలాకర్ రావు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, పార్టీలోని స్పోర్ట్స్ సెల్ విభాగాన్ని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా చేపలసిన కార్యచరణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాకారుల అభివృద్ధికి, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ సెల్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో స్పోర్ట్స్ సెల్ కమిటీలను త్వరలోఁ యువత మరియు క్రీడాకారులను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులయ్యేలా ప్రత్యేక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేశంలో రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి బిజెపి గజగజ వణుకుతోంది అన్నారు. ఇక రాబోయేది కాంగ్రెస్ పార్టీ నే.. క్రీడలకు జై కొడదాం దేశయువశక్తిని ప్రోత్సహిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకేశంకర్, స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వివేకవర్ధన్, అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు హాజీ బషీర్ అహ్మద్ నరసింహారెడ్డి, పిండి భాష, ముజమ్మిల్, మసాలా రవి, కిషోర్ రెడ్డి, ఆంజనేయులు, లోకనాథం, దాదా ఖలందర్, దౌలా, చేతన్ వర్ధన్ రెడ్డి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి.. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి -- ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయ):– అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు తెలుసుకున్నారు. ప్రజలు అందించిన వినతులను పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇబ్బందులు పడకుండా, నేరుగా తమను కలిసి సమస్యలను తెలియజేసే అవకాశం కల్పించేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి వినతిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు. ప్రజా దర్బార్ ద్వారా అనేక సమస్యలు ఇప్పటికే పరిష్కారం కావడంతో గతంతో పోలిస్తే ఫిర్యాదుల సంఖ్య తగ్గిందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఉమా తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బొండా ఉమా స్పష్టం చేశారు.

# గుడివాడలో వైభవంగా రెండో శ్రావణ శుక్రవారం పూజలు - అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ





గుడివాడ, ఆగష్టు 21 నేటి శుభోదయ : పట్టణంలో రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో పూజలు వైభవంగా జరిగాయి. వరలక్ష్మీ వ్రతాలను పురస్కరించుకుని ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయాలకు తరలివచ్చారు. మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ విజయ దుర్గ అమ్మ వారి ఆలయంలో అమ్మవారు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు పునీత్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరరావులు మాట్లాడుతూ శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వరలక్ష్మీ వ్రత పూజల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భక్తులందరికీ రెండో శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు చెప్పారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారినిప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ బోడబళ్ల హరిబాబు, కమిటీ సభ్యులు కోడూరి ప్రభు, టిడిపి నాయకులు దేవాది నాగేశ్వరరావు, రెడ్డి షణ్ముఖ, పాల్గొన్నారు.

# సుపరిపాలన టీడీపీతోనే సాధ్యం ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే గద్దె




విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయం): - తెలుగుదేశం పార్టీ ద్వారానే రాష్ట్రంలో సంవరిపాలన సాధ్యమని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం తూర్పు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలను తీసుకుని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను కోరారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో జరుగుతున్న డోర్-టు-డోర్ కార్యక్రమముపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సుపరిపాలన మొదలైందన్నారు. అంతకు ముందు ఉన్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళాలంటే భయం, పాలన అంతా అవినీతి మయం, హక్కుల కోసం అడిగితే పోలీస్ కేసులు, సమస్యల గురించి చెబితే పాలకులకు చెబితే కక్ష సాధింపు చర్యలు లాంటి కార్యక్రమాలతో గడిచిందని చెప్పారు. ఈ విధమైన వైసీపీ దుర్మార్గపు పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి నాయకులకు భారీ మెజార్టీని అందించారని, వైఎస్సార్‌సీపీని కేవలం 11 సీట్లతో సరిపెట్టారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు చాలా ఆనందంగా వారి జీవితాలను గడుపుతున్నారని చెప్పారు. సమర్థవంతమైన పాలన, అర్హులందరికి సంక్షేమ పథకాలు, అవినీతి లేని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళకుండా వాట్సప్ గవర్నెన్ ద్వారా ప్రజలకు సేవలు అందించడం, రాష్ట్రాభివృద్ధి ఇలా రాష్ట్రంలో సుపరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను కూడా తెల్సుకుని మరింత మెరుగైన పాలనను అందిచేందుకు ఈ టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం ఇళ్లను తెలుగుదేశం కార్యకర్తలంతా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, అబ్దుల్ కరీం, మేదరమెట్ల నారాయణ, ముమ్మనేని ప్రసాద్, చెన్నపాటి గాంధీ, గద్దె రమేష్, దయాల శిరీషా గంధీ, రావి సౌజన్య, షేక్ షకీల, దాసరి గాబ్రియల్, పడాల గంగాధర్, రాయి రంగమ్మ, శింగంశెట్టి రమేష్, గాదిరెడ్డి అమ్ములు, కొవ్వూరి కిరణ్, కొర్ర అప్పన్న, ఎర్రబోతుల రమణ, బచ్చులకూరి అజయ్ కుమార్, పల్లి దుర్గాప్రసాద్, పడమట సతీష్ చంద్ర, నాదెళ్ల రాజేష్, కర్ణ రమేష్, గల్లా శ్రీను, పెద్ది అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎంపి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే



విజయవాడ, ఆగస్టు 21 (నేటి శుభోదయ):- నూతన భవనాల ప్రారంభం సందర్భంగా ఇంద్రకీలాద్రికి విచ్చేసి శ్రీ కనకదుర్గమ్మ వారిని రాష్ట్రమంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, కొలుసు పార్థసారధి, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ), పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యన్నారాయణ చౌదరి (సుజనా చౌదరి ) దర్శించుకున్నారు. వీరికి దేవాదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్, దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయం ఈవో వికె శీనా నాయక్, ధర్మ కర్తలమండలి పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యన్నారాయణ చౌదరిసభ్యులు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు

# మాచర్ల యువతకు శుభవార్త.. ఉచిత కంప్యూటర్ శిక్షణ



మాచర్ల:ఆగస్టు 21 ; నేటి శుభోదయ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మాచర్లలోని ఎస్.కె.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే. భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ యువత ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్ కోర్సు లో భాగంగా కంప్యూటర్ బేసిక్స్, ఎంఎస్ ఆఫీస్, గూగుల్ షీట్స్, ఏఐ టూల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఆగస్టు 26 నుంచి రెండు నెలల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. శిక్షణతో పాటు సర్టిఫికేషన్ కూడా పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. 16 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని వినియో గించుకుని కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డి నేటర్ కిరణ్ నాయక్ - 7842747682 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# బీసీలకు కొత్త రాజకీయ భరోసా..

## - 34% రిజర్వేషన్లకు హర్షం - ఇందుకూరుపేటలో కూటమి నేతల సంబరాలు



నేటి శుభోదయ ప్రతినిధి దేవి పట్నం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీసీ నాయకులు, కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకూరుపేటలోని టీడీపీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించి ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రధానాంశాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే నిర్ణయంగా అభివర్ణన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి బీసీ నేతల కృతజ్ఞతలు మోదీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం బీసీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా గుర్తింపు, ప్రాధాన్యత కల్పించడంలో టీడీపీ కీలక పాత్ర పోషించిందన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లతో బీసీ వర్గాలకు గ్రామస్థాయి పాలనలో మరింత ప్రాతినిధ్యం లభిస్తుందని పేర్కొన్నారు. బీసీల రాజకీయ సాధికారతకు ఈ నిర్ణయం దోహదపడుతుందని, రాబోయే రోజుల్లో బీసీలకు మరిన్ని అవకా శాలు లభిస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, బీజేపీ మండల అధ్యక్షులు కారం రామన్న దొర, తైలం గంగాధర్, ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, కీర్తికి గంగరాజు, జొన్నల రాంబాబు, ముచ్చు త్రిమూర్తులు, రేలంగి రాంబాబు, మాజీ సర్పంచ్ కొంచెం రాజమణి అయినల వెంకటేశ్వరరావు, పడమటి లక్ష్మణరావు గౌడ్, కాసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పిడమర్తి రవికి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ సవాల్



సత్తుపల్లి, నేటి శుభోదయ ::: "అసత్య ఆరోపణలు చేయడం కాదు, దమ్ము, ధైర్యం ఉంటే ఆధారాలతో రుజువు చేయండి" అని సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ సవాల్ చేశారు. సత్తుపల్లి డంపింగ్ యార్డు ఏర్పాటు విషయంలో అవినీతి జరిగిందంటూ పిడమర్తి రవి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఖండించారు. ఆరోపణలు చేయడం సులభమేనని, అయితే వాటికి తగిన ఆధారాలు చూపించడం బాధ్యత అని ఆయన అన్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటులో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న పిడమర్తి రవి, తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని మహేష్ డిమాండ్ చేశారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు మేము సిద్ధంగా ఉన్నాం"లి అని కూసంపూడి మహేష్ స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు అంశంపై నిజానిజాలు, వాస్తవాలు, ఆధారాలతో బహిరంగంగా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు

# శ్రావణ శోభ.. వరలక్ష్మి వైభవం



పులిచెర్ల, ఆగష్టు 21,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామునే ఇళ్లను శుభ్రం చేసి, ప్రత్యేకంగా అలంకరించిన కలశాలకు పూజలు చేశారు. వరలక్ష్మి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, ముత్తైదువులను పిలిచి వాయనాలు అందజేశారు. గ్రామాల్లో ఎటుచూసినా పండుగ వాతావరణం నెలకొంది.

# "ఐతంపూడి మాజీ సర్పంచ్ లావణ్య గృహాన్ని పరిశీలించిన కొట్టు నాగు',



తాడేపల్లిగూడెం ఆగస్టు 21 (నేటి-శుభోదయ):తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం ఐతంపూడి గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య గృహాన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా ఇంటిని కూల్చివేశారు. ఈ సందర్భంగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు తణుకు నియోజకవర్గ పరిశీలకులు కొట్టు నాగు ఆ గృహాన్ని పరిశీలించి సర్పంచ్ భర్త జితేంద్ర తదితరులతో శుక్రవారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నాయకులకు భయపడేది లేదని వైసీపీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని ఆయన తెలిపారు. ఆయన తోపాటు జిల్లా శక్రటరీ బొద్దాని శ్రీనివాస్, జిల్లా యువత ఉపాధ్యక్షులు ఆరిమిల్లి రవి, జిల్లా యువ నాయకుడు గంట్రోతు సురేష్, వంశి, మరియు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తాడి గ్రామం తరలింపు పై..!!

**-ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు స్పష్టమైన ప్రకటనవిడుదలచేయాలి**

**- సిఐటియు నాయకులు గని శెట్టి డిమాండ్**



విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 21 పరవాడ. గత 20 సంవత్సరాలుగా తీవ్ర కాలుష్యంలో అల్లాడుతున్న తాడి గ్రామాన్ని తరలింపు పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన సందర్భంగా స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని సిఐటియు నాయకులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటనలు ఇచ్చి జీవో ఇచ్చిన అమలుకు నోచుకోలేదని అన్నారు. తర్వాత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని కుటమి నాయకులు మల్ల ఎన్నికల్లో హామీ ఇచ్చి గెలుపొందిన నేటికీ ఏ విధమైన జీవో గాని స్పష్టమైన ప్రకటన గాని ఇవ్వకుండా గందరగోళపరుస్తున్నారని కాలుష్యంతో ప్రజల అల్లాడుతున్నారని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఫార్మా పరిశ్రమల మధ్యన తాడి ఉండడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని వెంటనే గ్రామాన్ని తరలించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన సందర్భంగా స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని సిఐటియు నాయకులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటనలు ఇచ్చి జీవో ఇచ్చిన అమలుకు నోచుకోలేదని అన్నారు. తర్వాత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని కుటమి నాయకులు మల్ల ఎన్నికల్లో హామీ ఇచ్చి గెలుపొందిన నేటికీ ఏ విధమైన జీవో గాని స్పష్టమైన ప్రకటన గాని ఇవ్వకుండా గందరగోళపరుస్తున్నారని కాలుష్యంతో ప్రజల అల్లాడుతున్నారని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఫార్మా పరిశ్రమల మధ్యన తాడి ఉండడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని వెంటన్స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని సిఐటియు నాయకులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటనలు ఇచ్చి జీవో ఇచ్చిన అమలుకు నోచుకోలేదని అన్నారు. తర్వాత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని కుటమి నాయకులు మల్ల ఎన్నికల్లో హామీ ఇచ్చి గెలుపొందిన నేటికీ ఏ విధమైన జీవో గాని స్పష్టమైన ప్రకటన గాని గత 20 సంవత్సరాలుగా తీవ్ర కాలుష్యంలో అల్లాడుతున్న తాడి గ్రామాన్ని తరలింపు పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన సందర్భంగా ఇవ్వకుండా గందరగోళపరుస్తున్నారని కాలుష్యంతో ప్రజల అల్లాడుతున్నారని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఫార్మా పరిశ్రమల మధ్యన తాడి ఉండడం వలన ప్రజలుగ్రామాన్ని తరలించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటం తప్పదని గని శెట్టి హెచ్చరించారులేనిపక్షంలో ప్రజా పోరాటం తప్పదని గని శెట్టి హెచ్చరించారు

# నారా లోకేష్ ప్రజల ముందుకు రావాలి..!!

**- లోకేశ్ ... మీరు విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామని పదే పదే చెబుతున్నారు... - మరి విశాఖ ప్రజల సమస్యలపై మీ స్పందన ఎక్కడ - ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పుడు "ప్రజలే దేవుళ్లు " అనే సిద్ధాంతంతో ముందుకు వచ్చారు- ప్రభుత్వ విధానాలు చూస్తుంటే ప్రజల కంటే... కార్పొరేట్లకే ఎక్కువ ప్రాధాన్యత - విశాఖ భవిష్యత్తును కాపాడే అభివృద్ధి కావాలి - అభివృద్ధి పేరుతో విధ్వంసం --- తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ డిమాండ్**





విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 21 విశాఖ ఎయిర్ పోర్ట్ కార్మికులు చేస్తున్న నిరసన మద్దతుగా ఆదివారం వచ్చి వాళ్ళకి మద్దతు ఇమ్మని ఆశలమేటలో ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం విశాఖ దక్షిణం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తో తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ కోరడం జరిగిందని తెలిపారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌ను అర్ధాంతరంగా మూసివేసి, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించారు. అభివృద్ధి పేరుతో ఒక ఎయిర్‌పోర్ట్‌ను మూసివేసి, దాని మీద ఆధారపడి జీవిస్తున్న ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, ఇతర వర్గాల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ఆలోచించిందా? అని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ బేటి లో మండిపడ్డారు. అనంతరం రామ్ మీడియాతో మాట్లాడుతూ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేసిన సిబ్బంది, చిన్న వ్యాపారులు, అక్కడి మీద ఆధారపడిన కుటుంబాలు ఈరోజు తమ భవిష్యత్తు గురించి ఆందోళనలో ఉన్నారు. వాళ్లు అడుగుతున్నది ఒక్కటే మాకు న్యాయం చేయండి, మా సమస్యలను పరిష్కరించండి. కానీ ఇన్ని రోజులు గడుస్తున్నా, కనీసం ఒక ఎమ్మెల్యే అయినా అక్కడికి వెళ్లి బాధితులను కలిసి మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వలేదన్నారు. మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నానికి వస్తున్న నేపధ్యంలో ఆయన్ను ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. లోకేశ్ గారూ... మీరు విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామని పదే పదే చెబుతున్నారు. మరి విశాఖ ప్రజల సమస్యలపై మీ స్పందన ఎక్కడ అని ప్రశ్నించారు. విశాఖపట్నం భూములు, కొండలు, సహజ వనరుల విషయంలో ప్రజల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయి. అభివృద్ధి పేరుతో ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి, కొంత మంది కార్పొరేట్ల ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నాయని అన్నారు. మీరు నిజంగా పేదల పార్టీ, ప్రజల పార్టీ అని చెప్పుకుంటే, ముందుగా పేదల సమస్యలు తీర్చాలన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పుడు "ప్రజలే దేవుళ్లు " అనే సిద్ధాంతంతో ముందుకు వచ్చారు. కానీ మీ ప్రభుత్వ విధానాలు చూస్తుంటే ప్రజల కంటే కార్పొరేట్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందన్నారు. మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కావాలని, పేదలకు న్యాయం చేసే అభివృద్ధి కావాలని, ప్రజల భూములను కాపాడే అభివృద్ధి కావాలని, విశాఖ భవిష్యత్తును కాపాడే అభివృద్ధి కావాలన్నారు. ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్‌ను మేము బలంగా ముందుకు తీసుకొస్తున్నాం. సామాజిక న్యాయం కోసం, బీసీల హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటామన్నారు. లోకేశ్ గారూ, మీరు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాటలు చెప్పడం కాదు ప్రజల సమస్యలపై మీరు ఏం చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. అందుకే మీకు నేను ఒక ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నానన్నారు. మీరు విశాఖకు వస్తున్నారు కదా, ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు. విశాఖ భూములపై మీ విధానం ఏమిటో చెప్పాలన్నారు. ఎయిర్‌పోర్ట్ పై ఆధారపడిన కుటుంబాలకు ఏం చేస్తారో చెప్పాలన్నారు. బీసీలకు ఏం న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. విశాఖ అభివృద్ధి పేరుతో అసలు ఎవరికి లాభం జరుగుతుందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూరు నికుంజ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలి : నూతి



ఖమ్మం, ఆగష్టు 22, నేటి శుభోదయ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మండల, పట్టణ అధ్యక్షులతో, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులతో అత్యవసర సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మండల, పట్టణ అధ్యక్షులతో, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించటానికి టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మండల,పట్టణ అధ్యక్షులను వారి వారి మండల, పట్టణాలలోని అన్ని బూత్ లకు సూపర్ వైజర్ నియమించారని తక్షణమే అధ్యక్షులు అందరు ఈ బాధ్యతలను స్వీకరించి, అన్ని పోలింగ్ బూత్ ల పర్యవేక్షణ విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మండల, పట్టణ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా ఈ నెల 25 వరకు మండల, పట్టణ కమిటీల నియామకం పూర్తి చేయాలని ఈనెల 30 వరకు గ్రామ, వార్డు కమిటీల నియామకం పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర (బి జె పి) హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీని జాతి వ్యతిరేకి విమర్శించడం అహంభావానికి, నిస్సా హాయతకు నిదర్శనం అని నాడు స్వాతంత్ర్య సముపార్జనకు నడుం బిగించి ముఖ్య పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీని,నాయకులను విమర్శించడం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు, దేశ ప్రజలు బీజేపీ కి వ్యతిరేకంగా రానున్న రోజులలో గుణపాఠం చెబుతారని బీజేపీ నాయకుల తీరు జిల్లా కాంగ్రెస్ కమిటీ పక్షాన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. అదే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికోరకు రాష్ట్రానికి పెద్దుబడుల నిమిత్తం అనేక ఒప్పందాలు చేసుకొనేందుకు అమెరికా పర్యటన వెళ్తున్న సందర్భంలో రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను బీజేపీ ప్రభుత్వం నిస్సిగ్గుగా రద్దు చేయించిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్,డాక్టర్ కాపా మురళి కృష్ణ,బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల, పట్టణ అధ్యక్షులు ,ఇంచార్జి లు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్పోర్ట్ లో అదనపు వసూళ్లు ఆపాలి

**- ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రజలను పీకు తింటావా? చంద్రబాబు. - జీఎంఆర్ తో బాబు, లోకేష్ ల లాలూచీ - స్థలాలిచ్చిన మత్స్యకారులకు ఒక్క ఉద్యోగం లేదు.. - వలస నాయకులు విశాఖ నుండి కోట్లు సంపాదించారు.. - విశాఖను సర్వనాశనం చేసే హక్కు మీకేక్కడిది! -స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీ భరత్ ఎందుకు మాట్లాడటం లేదు! -మేయర్ ఎలక్షన్లో వైసిపి తడాఖా ఏంటో చూపిస్తాం! -కూటమి నేతలపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**




విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 21 భోగాపురం ఎయిర్ పోర్టులో అణువణువు ప్రజల నుండి అదనపు వసూళ్లు చేస్తూ పీక్కు తింటారా అంటూ మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ జిఎంఆర్ కి చౌక బేరానికి ముట్టజెప్పిన కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాటాడారు. చంద్రబాబు తోడేలు తెలివితేటలతో జిఎంఆర్ కు చౌక బేరానికి మా మత్స్యకారుల స్థలాలను అప్పనంగా దోచిపెట్టడమే కాకుండా ఐదు వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి సమకూర్చారని అన్నారు. గతంలో ఎయిర్ ఇండియా అథారిటీ గిడ్డింగ్ నుండి కావాలనే తప్పించారన్నారు. మరో మూడు ప్రైవేట్ సంస్థలు పోటీకి వచ్చినప్పటికీ జిఎంఆర్ తో చంద్రబాబు లోకేష్ లు లాలూచీపడి విశాఖను సర్వనాశనం చేయడమే కాకుండా కేవలం కార్పొరేట్ సంస్థలకు, సోకాల్డ్ నేతలకి దోచుపెడుతున్నారని ఆరోపించారు. అన్ని హంగులు కలిగిన విశాఖ మహానగరం నుండి ఎయిర్ పోర్టును దూరం చేసి ఇక్కడి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న అధికారంలో ఉన్న స్థానిక నేతలుగానీ, విశాఖ నుండి కోట్లు సంపాదించిన స్థానికేతర నాయకులు గానీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఎంపీ భరత్ కి విశాఖ చరిత్ర తెలుసా అంటూ మండిపడ్డారు. ఎయిర్పోర్టు రాకముందే అయ్యన్నపాత్రుడు రాజబాబు లాంటివారు చౌకగా వందల ఎకరాలు మా మత్స్యకారుల నుండి దోచుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్పోర్ట్ కు అవసరమైన మౌలిక వసతులన్నీ జగన్మోహన్ రెడ్డి పూర్తి చేస్తే, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు జిఎంఆర్ తో ఒప్పందం కుదుర్చుకుని తాను పూర్తి చేసినట్టు డబ్బా కొట్టుకుంటున్నాడని ఆరోపించారు. మత్స్యకారుల నుండి తీసుకున్న స్థలాలతో ఏర్పాటు చేసిన ఎయిర్పోర్టులో వారికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. 5 వేల కోట్ల అప్పు పదేళ్లలో జిఎంఆర్ కు 10ఏళ్ళల్లోనే వచ్చేస్తుందన్నారు. కానీ ప్రజల నుండి పార్కింగ్ ఫీజుల నుండి ప్రయాణికులు వెళ్లి.. తిరిగి రావడం ప్రయాణమయ్యే చార్జీలు వరకు ఢిల్లీ ముంబై ఎయిర్పోర్టులను మించి 5 రెట్లు వసూలు చేయడం దారుణం అన్నారు. ఢిల్లీ ముంబైలలో కేవలం 125 రూపాయలు డిపార్చర్ పాసింజర్ నుండి వసూలు చేస్తే భోగాపురం ఎయిర్పోర్టులో 770 రూపాయలు అదనంగా వసూలు చేయడం విడ్డూరమన్నారు. 700 రూపాయలు బేరానికి వచ్చే టాక్సీ డ్రైవర్లకు రెండు గంటలకు రూ.600 పార్కింగ్ వసూలు ఏమిటని వాసుపల్లి మండిపడ్డారు. ఫ్లైట్ ల్యాండింగ్ పాసింగ్ చార్జెస్ గమనిస్తే బోయింగ్ 747 ఫ్లైట్ 400 మంది ప్రయాణికులను తీసుకువస్తే ఏడు లక్షలు జిఎంఆర్ కి కట్టాలన్నారు. ఇలా 100 ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ టేక్ ఆఫ్ ముసలో రోజుకి ఐదు కోట్లు కాగా పది సంవత్సరాలకు 18,250 కోట్లు జిఎంఆర్ కు ఆదాయం సమకూరుతుందన్నారు. అదే కాకుండా కార్గో ల్యాండింగ్స్ చార్జీలు ఇక దేవుడికే ఎరుక అంటూ వాసుపల్లి ఆశ్చర్య వ్యక్తం చేశారు. పార్కింగ్ పేరుతో వాహనాల నుండి 10 సంవత్సరాలకు అంచనా వేస్తే సుమారు రూ. 600 కోట్లు వసూలు చేస్తున్నారన్నారు. ఇక కమర్షియల్ స్పేస్, డెవలప్మెంట్, హాస్పిటాలిటీ, జిఎంఆర్ బిజినెస్ ఇలా 10 సంవత్సరాలకు కోట్లాది రూపాయలు అదనంగా వస్తున్నాయన్నారు. మా స్థానిక మత్స్యకారులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు లోకేష్ చేస్తున్న దగాపై ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే విశాఖ ఎయిర్పోర్టులో ఉద్యోగాలు పోగొట్టుకున్న వారికి 10 లక్షలు ఇస్తామని తమ అధినేత జగనన్న భరోసా ఇచ్చారనన్నారు. విశాఖపట్నం ఎంత కుట్ర జరుగుతున్న ప్రజలు నమ్మి ఓటు వేసిన పవన్ కళ్యాణ్ ప్రశ్నించకుండా ఎందుకు దూరంగా ఉన్నారన్నారు.

## విశాలాంధ్ర విలేఖరిపై దాడి.

**౨. గుడివాడ కృష్ణను తక్షణమే అరెస్ట్ చేయాలి.**






విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 21 మధురవాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్.

?మధురవాడ విజయనగరం జిల్లా పూసపాటిరేగ విశాలాంధ్ర విలేఖరి పి.గోవిందుపై హత్యాయత్నానికి పాల్పడిన గుడివాడ కృష్ణను తక్షణమే అరెస్టు చేయాలని మధురవాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయ ఆవరణలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన చేపట్టారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ?ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ..పూసపాటిరేగలో జరిగిన భూ అక్రమాలపై వార్తలు రాసినందుకే స్థానిక రాజకీయ నాయకుడు గుడివాడ కృష్ణ కక్షగట్టి గోవిందుపై కర్రలతో దారుణంగా దాడి చేశారని మండిపడ్డారు. దాడికి సంబంధించిన వీడియోలు, ఫోటో ఆధారాలు స్పష్టంగా ఉన్నప్పటికీ పోలీసులు అతడిని అరెస్ట్ చేయకపోవడం శోచనీయమన్నారు. సదరు నాయకుడిని తక్షణమే పార్టీ నుంచి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ?రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇది రౌడీయిజంతో కూడిన మీడియా స్వేచ్ఛపై దాడి అని విమర్శించారు. గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. నిరసన అనంతరం పీఎంపాలెం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ జి. బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ విశాలాంధ్ర రిపోర్టర్లు సునీల్ కుమార్ పోలిమాటి, తనికెళ్ళ సంతోష్ కుమార్, మధురవాడ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కేటీ రామునాయుడు, బి.ప్రతాప్,బసనబోయిన ఆనంద్,అద్దంకి సాంబశివరావు, బాలుపాత్రో,నాగోతి నరసింహానాయుడు,కెల్లా అభిరామ్,జానకిరామ్, విజయ్ కుమార్,గదిలీ శ్రీనివాన్,ఎన్.అనిష్ కుమార్,హరి,శ్రీహరి, రాజేష్,హరినాథ్,గణేష్, శ్రావణ్,వాంద్రాసి సత్యదేవ్, మానం శ్రీను,సాయి గుణరంజన్,సుదర్శన్, చిన్ని వెంకట్,అరుణ్ ప్రసాద్,వెన్నెలరాజు,అప్పల రాము,రాము తదితర మధురవాడ ప్రాంత విలేకరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

చింతూరు, ఆగష్టు 22, నేటి శుభోదయ : పేదలు, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రులు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆయా ఆసుపత్రులకు అవసరమైన సహకారం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ అన్నారు. జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి ), ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )లకు బెడ్ షీట్స్, పిల్లో కవర్స్ అందజేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన సామగ్రిని అందించిన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ఆసుపత్రి సిబ్బంది అభినందిస్తూ, రోగులకు ఉపయోగపడే విధంగా వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వచైతన్య, డాక్టర్ రాజశేఖర్,ఎటపాక మండల టీడీపీ కార్యదర్శి కణితి మధు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .